

# సూర్య

www.suryaa.com


18 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి




సిద్దిపేట

సోమవారం 7 అక్టోబర్ 2024


## స్పీడ్ లేజర్ గన్ తో వాహనాల వేగాన్ని పరిశీలించిన ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్

- అధిక వేగం ఎప్పటికైనా ప్రమాదకరం
- మనిషి ప్రాణం విలువ తెలుసుకొని వాహనాలు నడపాలి
- పండుగ రోజులలో కుటుంబానికి విషాదం మిగిల్చవద్దు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: వాహనాలు అధిక వేగంతో వెళ్లి ప్రమాదాలకు గురికావద్దని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తెలుసుకుంటున్న చర్యలకు వాహనదారులు సహకరించాలని సూచించారు. రాజీవ్ రహదారి కరీంనగర్ రోడ్ ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగంగా వెళుతున్న వాహనాలను శనివారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓవర్ స్పీడ్ అధిక వేగం 90 కంటే ఎక్కువ వేగంగా వెళ్లే వాహనాలపై 100 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అతివేగం ఎప్పటికీ ప్రమాదకరమని 80 లో వెళ్లే వాహనానికి 100 స్పీడ్ తో వెళ్లే వాహనానికి పెద్ద తేడా ఉండదని 10 నుంచి 15 నిమిషాలు తేడా మాత్రమే ఉంటుందని అన్నారు. అధిక వేగంగా వాహనాలు నడపవద్దని సూచించారు. అధిక వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదానికి గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రాణం విలువ తెలుసుకొని వాహనాలు నడపాలని సూచించారు వేగంగా వెళితే మీకు ప్రమాదం, మరియు ఎదురుగా వచ్చే వాహనదారులకు కూడా ప్రమాదం, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. దసరా బతుకమ్మ పండుగ ఉన్నందున కుటుంబ సభ్యులతో వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని నా హెచ్చరించారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. అధిక వేగంగా వాహనాలు నడిపే వారిపై స్పీడ్ లేజర్ గన్ ద్వారా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణ గురించి మాత్రమే స్పీడ్ లేజర్ గన్ తో కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పీడ్ లేజర్ గన్ ఆపరేటర్ జగదీశ్వర్ కానిస్టేబుల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌ల ప్రమాణస్వీకారానికి ఆహ్వానం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ఇటీవల నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మరియు వైస్ చైర్మన్ వినయ్ కుమార్ మరియు డైరెక్టర్లు ఎన్నికైన సందర్భంగా వారు మండల కేంద్రమైన రాయికోడ్ లో మార్కెట్ కమిటీ యాడు లో ఈనెల తొమ్మిదవ తేదీన ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం నాడు మండలంలోని హుల్గేరా గ్రామంలో ఆహ్వానం పత్రికను ఇవ్వడం జరిగింది ఈ యొక్క ముఖ్య కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ కుమార్ ముఖ్య అతిథిగా రావడం జరుగుతుందని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు , వైస్ చైర్మన్ వినయ్ కుమార్ ,మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, హుల్లేరా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్, నాయకులు అశోక్, మాణేయ్య, లక్ష్మణ్, హుస్సేన్ అయ్య తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ సంబరాల కు భారీ ఏర్పాట్లు ఏర్పాట్లు

### పనులు పరిశీలించిన మైనంపల్లి



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్.బీ తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను ఎంఎస్ఎస్ఓ అధినేత మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదివారం పరిశీలించారు మెదక్ జిల్లా కేంద్రంలోని జూనియర్ బాలుర కళాశాల మైదానం లో ఈనెల 7న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నారు ఈ సంబరాలకు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ సీతక్క మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మహిళా కమిషన్ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలులు రానున్నట్టు మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు ఎం ఎస్ ఎస్ ఓ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించి పదివేల మంది మహిళలకు చీరలను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు మెదక్ నియోజకవర్గం లోని మహిళలంతా ఈ సంబరాలలో పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు సాయంత్రం 6 గంటల నుండి బతుకమ్మ సంబరాలు నిర్వహించి అనంతరం చీరల పంపిణీ చేయనునట్లు పేర్కొన్నారు.

## వన దుర్గ మాత రూపంలో వన దుర్గామాత



పాపన్నపేట మేజర్ న్యూస్: దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఏడు-పాయల వన దుర్గ భవాని మాత నాల్గవ రోజైన ఆదివారం నాడు శ్రీ వనదుర్గ ఆకుపచ్చ నీలం రంగు లో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, అఖండ దీపారాధన నిర్వహించారు .ఈ సందర్భంగా గోకుల్ షెడ్ లో ఉత్సవ విగ్రహానికి ఆకుపచ్చ రంగు అలంకరణలో అమ్మవారిని వనదుర్గ దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొనగా వేద పండితులు అమ్మవారి పేరు ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు వచ్చే భక్తుల కోసం నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ తో పాటు సిబ్బంది సూర్య శ్రీనివాస్ ప్రతాపరెడ్డి లక్ష్మీనారాయణ బ్రహ్మాచారి రవి కుమార్ తదితరులు ఏర్పాట్లు చేశారు

## బీసీ ల అభ్యున్నతికి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న ఆశయాలు అనుసరించడం అవసరం

### నీలం మధు ముదిరాజ్



- కష్టానికి మారుపేరు వడ్డెర సోదరులు వారికి అన్ని విధాల సంపూర్ణ సహకారం అందిస్తా.
- వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదే.
- వడ్డెర సంఘం అధ్వర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న వర్ధంతి.
- వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలు వేసి నివాళాలు అర్పించిన నీలం మధు
- జేసీబీలతో ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు.

పటాన్ చెరు మేజర్ న్యూస్ బీ పటాన్ చెరువు మండలం ఇస్నాపూర్ క్రాస్ రోడ్ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న వర్థంతి కార్యక్రమంలో చిట్కుల్ మాజీ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పాల్గొని పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. బీసీ ల అభ్యున్నతికి కృషిచేసేందుకు తెల్లదొరల వెన్నులో వణుకు పుట్టించిన మన రేనాటి వీరుడు వడ్డే ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న ఆశయాలు అనుసరించడం అవసరం అని నీలం మధు తెలిపారు, రాలు కొట్టి జీవనోపాధి సాగిస్తూ కష్టాని నమ్ముకుని బ్రతికే వడ్డేర సోదరులకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, సబ్బండ వర్గాల అభ్యున్నతికి తను ఎలవేళల కృషిచేస్తానని అన్నారు, వడ్డేరులకు వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి జెరిపాటి జైపాల్ ని చైర్మన్ గా నియమించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన గుర్తు చేశారు, ఈ సందర్భంగా నీలం మధు ని నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, అలకుంట కృష్ణ,కోడిధాల వెంకటేష్, సూర సతీష్,రమేష్, కుంచం కుమార్,శువరాజు,నరేష్,వైకుంఠం, అంజీ,సైదులు,వెంకన్న,మహేష్,అజయ్, రాఘవేంద్ర,వలేపు వెంకటేష్,శ్రీను,దస్తగిరి,మణికంఠ,వడ్డెర సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం గురుద్వార్ రోడ్డులో జె.ఎస్. హాస్పిటల్ ప్రారంభం

## నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్న డా. శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం గురుద్వారా రోడ్డులో హుడా కాలనీ ఏ క్వార్టర్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జె.ఎస్ హాస్పిటల్ ఆదివారం ప్రారంభమయింది. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, స్థానిక కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గత 20 సంవత్సరాల నుండి వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులకు వైద్య సేవలు అందించడం సంతోషదాయకమని కొనియాడారు. ఆసుపత్రి యం.డి డాక్టర్ శ్రీనివాసులు, గైనకాలజిస్ట్ డా. జయంతిలు మాట్లాడుతూ వనస్థలిపురం, ఎల్బీనగర్, హయత్‌నగర్ ప్రాంత వాసులకు నాణ్యమైన వైద్య సేవలు తక్కువ ఫీజులతో అందించాలనే సంకల్పంతో జె.ఎస్.ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి రామదాస్ తేజావత్, స్పూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, హుడా కాలనీ అధ్యక్షులు గాండ్ల ఆనంద్‌రాజ్, నెహ్రూనాయక్, కాలనీ కార్యదర్శి సతీష్, వెంకయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్‌చౌదరి, అమర్జిత్‌సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు విశ్వకర్మ ప్రతినిధుల సన్మానం

## విశ్వకర్మల సమస్యలపై చట్ట సభల్లో ప్రస్తావించడం పట్ల హర్షం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అత్యంత వెనుకబడ్డ విశ్వకర్మల సమస్యలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చట్ట సభల్లో ప్రస్థావించడం హర్షణీయమని విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆధ్వర్యంలో పలువురు విశ్వబ్రాహ్మణ నాయకులు ఆదివారం క్యూన్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయించాలని, 50 సంవత్సరాలు నిండిన విశ్వకర్మలకు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, తెల్లరేషన్ కార్డు ఉన్న విశ్వకర్మలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, తదితర సమస్యలను ఈ సందర్భంగా వారు మల్లన్నకు వివరించారు. కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర కోశాధికారి ఆవంచి మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసోజు



శ్రీనివాసచారి, రాష్ట్ర కార్యదర్శి వోరువాల వీరేష్, సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, బొడ్డుపల్లి మాధవాచారి, ప్రచార కార్యదర్శి కొల్లోజు లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

## శ్రీ వారికి అష్టదశ పాద పద్మార్చన





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్వామి వారికి సువర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకము, సూర్య హోమము, సంహ వాహనంపై తిరువీధి ఉత్సవము, శ్రీ వారికి అష్టదశ పాద పద్మార్చన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం యాగశాలలో మూల మంత్ర హోమములు, ముత్యపు పందిరి వాహనము పై తిరువీధి ఉత్సవము నిర్విహించిన అనంతరం సాయంత్రం 7 గంటలకు ప్రవచన కర్త బ్రహ్మ శ్రీ డా. జి.వి రామక్రిష్ణమూర్తిచే ప్రవచన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కూన వెంకటేశం గౌడ్ సేవలు మరువలేనివని : గూడ ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : కూన వెంకటేశం గౌడ్ సేవలు మరువలేనివని కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. ఆదివారం జగదిరిగుట్ట మగ్దు నగర్ శ్రీనివాస్ నగర్ లెనిన్ నగర్ గౌడ సంఘం సంఘం, టిసిఎస్ కల్లుగీత సహకార సంఘం సమావేశం గూడ ఐలయ్య గౌడ్ అధ్యక్షతన శ్రీనివాస్ నగర్ లో జరిగినది. ఈ సమావేశంలో టిసిఎస్ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కూన వెంకటేశం గౌడ్ గౌడ కులస్తులకు ఎంతో సేవ చేశారని, సహకార సంఘాలు ఏర్పాటు కోసం ప్రయత్నించారని అన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా వృాఎత్తి రక్షణకు తాటి ఈతవనాలను పెంచాలని ప్రభుత్వాలను కోరారు. వారి అకలా మరణం గౌడ వృాఎత్తికి తీరని లోటు అని అన్నారు. వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ దేవుడు ఆత్మశాంతి కలగాలని వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో నగరాలలోని కల్లు దుకాణాలను సహకార సంఘాలను ఏకం చేసి గౌడ కులస్తులకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో టిసిఎస్ డైరెక్టర్లు పి అంజన్ గౌడ్, కే విటల్ గౌడ్, డి సాయి గౌడ్, స్వామి గౌడ్, రాజలింగం గౌడ్, మహేష్ గౌడ్, బత్తిని ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

# అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలు : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ చేపట్టిన ప్రతీసారి అమ్మవారు ఒక్కో అవతారంలో వచ్చి ప్రజలను కాపాడిన రూపాలే నవదుర్గ రూపాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం 14వ డివిజన్ పరిధిలోని ఆచారి కుంట చెరువు వద్ద సాయి బృాఎందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆద్వర్యంలో నిర్వహించిన దేవీ నవరాత్రులు ఉత్సవ వేడుకలలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, స్థానిక డివిజన్ వాసులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎల్లవుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్, సాయి బృాఎందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ : దేవి శరన్నవ రాతల్లో భాగంగా ఆదివారం ఆల్వాల్ సూర్యానగర్ లో పులి రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం లో దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఆమెతో పాటు బి. ఆర్. ఎస్. నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి సాజిద్, అరుణ్ తదితరులు.



ఆల్వాల్ : దేవి శరన్నవ రాతత్సవాల్లో భాగంగా మల్కాజ్గిరి, ఆల్వాల్ సర్కిల్ లోని బి. ఆర్ ఎస్., పార్టీ నాయకులతో కలసి తెలంగాణ రాష్ట్ర ఎమ్. బి. సి. డెవలప్మెంట్ ఆదివారం కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ నందికంటి శ్రీధర్ పలు మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను అంపుకున్నారు. అనంతరం నిర్వాహకులు నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాలలో అన్నవితరణ గావించారు.




ఆల్వాల్ : దుర్గాస్థమి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆల్వాల్ సర్కిల్ లోని వెంకటాపురం డివిజన్ సాయి బృాఎందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గా మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించిన బీ. ఆర్. ఎస్ సినీయర్ నాయకులు (కార్పొరేటర్ సబిత )అనిల్ కిషోర్ గౌడ్, ఈ సందర్భంగా ఆయనను కాలనీ వాసులు సురేషన్, బుద్ధా రెడ్డి, చంద్ర మౌళి లు చందు, శమి, రాజు లు షాలువ కప్పి సత్కరించారు.

సూర్య www.suryaa.com



# కూకట్‌పల్లికి బదిలీ అయినా ఆ సీటు వదలరంటా...?

● కూకట్‌పల్లికి బదిలీ అయినా... రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటో...? ● బంగారు బాతులాంటి సీటును ఎవరైనా వదులుకుంటారా...? ● కూకట్‌పల్లి కన్న శేరిలింగంపల్లిలోనే అక్రమార్జన ఎక్కువంట ● అక్రమ సంపాదన ఎక్కువ అని అక్కడే మాకం ● నవ్విపోదురు గాని నాకేంటి సిగ్గు అన్నట్లు ఓ అధికారి బాగోతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతి రోజు బంగారు గుడ్డు పెట్టే బాతును ఎవరైనా చంపుకుంటారా...? నిత్యం అక్రమార్జనతో కళకళలాడుతున్న ఆదాయాన్ని ఎవరైనా వదులుకుంటారా...? సరిగ్గా ఇలాంటి సంఘటననే శేరిలింగంపల్లి సర్కిల్ లో జరుగుతుంది. కూకట్ పల్లి సర్కిల్ కు బదిలీ అయినప్పటికీ శేరిలింగంపల్లి సర్కిల్ ను వదిలి వెళ్ళేది లేదని... ఓ అవినీతి అధికారి నిసిగ్గుగా నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు అన్నట్లు భీష్మించు కు కూర్చోవడం పట్ల ఆ అధికారి అక్రమార్జనకు ఏ స్థాయిలో అలవాటు పడ్డాడో అర్థమవుతుంది. శేరిలింగంపల్లి సర్కిల్ లో టౌన్ ప్లానింగ్ విభాగంలో టీపీఎస్ గా విధులు నిర్వహిస్తున్న రవీందర్ అనే అధికారికి కూకట్ పల్లి సర్కిల్ కు బదిలీ అయింది. అయిన తాను మాత్రం శేరిలింగంపల్లి సర్కిల్ వదిలి వెళ్లేది లేదని భీష్మించుకు కూర్చున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో చేపట్టిన బదిలీలలో భాగంగా రవిందర్ ను జిహెచ్ఎంసి అధికారులు కూకట్ పల్లి సర్కిల్ కు బదిలీ చేశారు. శేరిలింగంపల్లి సర్కిల్ కు బదిలీపై వచ్చిన నూతన సిబ్బంది గురు, శుక్రవారాల లో వారి బాధ్యతలను స్వీకరించినట్లు తెలుస్తోంది. కూకట్ పల్లి సర్కిల్ నుండి శేరిలింగంపల్లి సర్కిల్ కు బదిలీ పై వెళ్లిన ఓ అధికారి కూడ అక్కడ భాధ్యతలు స్వీకరించినా తాను మాత్రం కూకట్ పల్లి సర్కిల్ కు వెళ్లనని రవీందర్ అనే అధికారి తోటి సిబ్బందితో చెబుతున్నట్లు సమాచారం. డిప్యూటేషన్ పై వచ్చి 6 సంవత్సరాలు గడుస్తున్న రవీందర్ శేరిలింగంపల్లి సర్కిల్ లోనే పాగా వేసుకుని కూర్చున్నారని తెలుస్తోంది. కూకట్ పల్లి సర్కిల్ కన్నా శేరిలింగంపల్లి సర్కిల్ లోనే ఆదాయం ఎక్కువని, ఎవరేమనుకున్నా తాను ఇక్కడే ఉంటానని భీష్మించుకు కూర్చోవడంతో నవ్విపోదురు గాని నాకేంటి సిగ్గు అన్నట్లు ఉందని స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారు. ఆ సర్కిల్ లో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో తెలియజేయడానికి ఈ సంఘటననే ఓ సాక్ష్యంగా నిలిచిపోతుందని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# 8న జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

● ఉద్యోగులు ,కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి ● సర్కిల్ కు 10 మందిని పంపించాలని అధికారులకు ఆదేశాలు ● జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జి హెచ్ ఎం సి ఉద్యోగుల కార్మికుల కోసం ఈ నెల 8 వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించు చున్నామని కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు కిమ్స్, సన్ షైన్ హాస్పిటల్ సహకారం తో టీమ్ విమలకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్. విమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆల్ట్రాసౌండ్, ఉదరం, యుజిఐ ఎండో స్కాప్ సిగ్మ్మె డోస్కోప్ ప్రోక్టోస్కోపీ , ఈ సి - ఎకో



ఎక్స్ రే ,సిబి పి లివర్ ఫంక్షన్ టెస్ట్ కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ ,సిరం, క్రియాటీనిన్ అర్ బి సి ,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ఐబి , హెచ్ సి వి మొదలైన పరీక్షలు చేయ బడును.ప్రతి సర్కిల్, జోనల్ అధికారుల తో పాటు ఆయా విభాగాల హెచ్ ఓ డి అధికారులు సిబ్బంది, కార్మికులు తో సహా 10 మంది అనారోగ్యంతో బాధ పడుతున్న, అనుమానస్పద ఉన్నవారు ప్రధాన కార్యాలయానికి పంపించా లని కమిషనర్ ఆదేశం చారు. ఈ ఉచిత శిబిరా నికి ఖాళీ కడుపు తో పంపించాలని కమిషనర్ ఆమ్రపాలి కాట అధికా రులను ఆదేశించారు హెడ్ ఆఫీస్ లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కావల్సిన గదులని సిద్ధం చేయాలని బిల్డింగ్ ఈ ఈ నీ కమిషనర్ ఆదేశించారు..

# శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : బేగంపేట లోని శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. పూజల అనంతరం అన్నపూర్ణ దేవి అలంకారంలో ని అమ్మవారి ని దర్శించుకున్నారు. పూజల అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ టి.మహేశ్వరి, ఆలయ ఈవో అంబుజ, చైర్మన్ సుభాష్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, ప్రవీణ్ రెడ్డి, కిషోర్, ఆరీఫ్, అఖిల్ తదితరులు ఉన్నారు.

# దసరా పండగకి ఊరికి వెళ్లే ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

## బంజారాహిల్స్ ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : దసరా పండుగలకు ఊళ్ళకు వెళ్ళే వారు తమ ఇంటికి భద్రత కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ,ప్రజలు దొంగతనాల నివారణ గురించి తాము సూచించిన సూచనలు పాటించడం ద్వారా నే ఇది సాధ్యమవుతుందని బంజారా హిల్స్ ఇన్స్పెక్టర్ రాఘవ తెలిపారు. ప్రధానంగా ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు, నగదు మరియు బంగారం ఆభరణాలు పెట్టవద్దని, వాటిని బ్యాంకు లాకర్లో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవటం ఉత్తమమని సూచించారు. బీరువా తాళం చెవులు బీరువా పైన కానీ, బీరువాలోని బట్టల క్రింద లేదా ఇంట్లో పెట్టి వెళ్లవద్దనీ. అలాగే విలువైన వాహనాల తాళం చెవులను కూడా వెంట తీసుకుని వెళ్తే మంచిదన్నారు. ఇంటి ముందు తలువులకు సెంటర్ లాక్ వేసి బయట గొళ్లెం పెట్టవద్దని, ఇళ్లకు నాసిరకం తాళాలు వాడొద్దనీ, తాళం కనపడకుండా కర్టెన్స్ వేయాలనీ తెలిపారు. ఇంటి తలువుల ముందు చెప్పులు ఉంచడం ద్వారా ఇంట్లో తాము వున్నామనే భావనను దొంగ తనం చేసే వారికి కలిగించాలన్నారు. బయటి గేటుకు లోపల నుంచి తాళం వేయాలని ,అలాగే ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచాలని తెలిపారు. ఊరికి వెళ్లేటవుడు నమ్మకమైనవారికి అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ,ఊరికి వెళ్లిన తర్వాత కూడా ఇంటి పక్క వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలనీ పేర్కొన్నారు.అంతే కాకుండా మహిళలు బయటకు వెళ్లేటప్పుడు, వాకిట్లో ముగ్గులు వేసేటవుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త అని, వీలైతే చీర కొంగుతో కవర్ చేసుకుంటే మంచిదనీ అన్నారు. కాలనీలో సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగలు భయపడే అవకాశం ఉందనీ , ప్రత్యేక అల్లారం సిస్టమ్ పద్ధతి నీ ఏర్పాటు చేయడం ద్వారా ఎక్కువ భద్రత ఉంటుందన్నారు. ఇంటికి సి.సి. కెమెరాలను సొంతంగా ఏర్పాటు చేసుకుంటే మొబైల్ యాప్ ద్వారా సి.సి. కెమెరా దృాఎశ్యాలు ఎప్పటికప్పుడు వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. బస్సు లేదా రైలు ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన తినుబండారాలను తీసుకోకూడదు, మీ వెంట విలువైన వస్తువులను తీసుకుని వెళ్తున్నట్లయితే అట్టి బ్యాగును దగ్గరే అంటిపెట్టుకుని ఉంచుకోవాలని తెలిపారు. ఎవరిమీదైనా అనుమానం వస్తే డయల్ 100 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# రంగారెడ్డి జిల్లా కబడ్డీ నూతన కార్య వర్గం ఎన్నిక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము సర్వ సభ్య సమావేశం జ్యోతి క్లబ్, సరూర్నగర్ నందు ఆదివారం నిర్వహించడం జరిగింది, రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కే జగదీష్ సీఈవో,మద్ది కరుణాకర్ రెడ్డి చైర్మన్ , ఎం రవికుమార్ అధ్యక్షులు , పి సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి , ఎం రాజు కోశాధికారి, ఎస్ వెంకటేష్ గౌడ్వైస్ ప్రెసిడెంట్ , జె చంద్ర మోహన్ గౌడ్ , లింగం గౌడ్ సంయుక్త కార్యదర్శులుగా నియమితులైనారు.

# పర్వత్‌నగర్‌లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ :అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ నాయకులు ఎం డి మొయిజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆల్వాల్ : ఆల్వాల్ లోని పలు అమ్మవారి మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయజరాలు వాణి హన్మంతా రావు, సి. వై. వందన రాజు ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడారు. అనంతరం డాండియా కార్యక్రమం లో పాల్గొన్న చిన్నారులకు ఆమె బహుమతులను అందజేశారు. ఇటీవల స్టైల్ డాన్స్ అకాడమీ ఓల్డ్ ఆల్వాల్, డ్రామా జూనియర్ లో ఫైనల్ వరకు వచ్చిన పిల్లలను మూమెంతో లను అందించి పిల్లలను అభినందించారు.



## డివిజన్ పరిధిలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి పెండింగ్ లో ఉన్న నిధులను మంజూరు చెయ్యాలి

### జలమండలి అధికారి అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్

పటాన్ చెరు మేజర్ న్యూస్. బీ డివిజన్ పరిధిలోని డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి పెండింగ్ లో ఉన్న నిధులను మంజూరు చేయాలని జలమండలి అధికారి అశోక్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్, సీతారామపురం, జే.పి కాలనీ,చైతన్య నగర్ కాలనీలలో సుషి మందిర్ కాలనీ బండ్లగూడ డ్రైనేజీ సమస్య తీవ్ర స్థాయిలో ఉందని, దానివల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సుమారు 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జలమండలి అధికారి అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలవడం జరిగింది.పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కాలనీలలోని డ్రైనేజీ సమస్యలను వివరిస్తూ ప్రజల సమస్యలు తీర్చేందుకు, అభివృద్ధి పనులు జరిగేందుకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.గత రెండు నెలల క్రింద ఇదే విషయమై అశోక్ రెడ్డి ని కలవగా, నిధులు లేవని 2 నెలల తర్వాత కలవాలని చెప్పడం జరిగిందని కార్పొరేటర్ గుర్తు చేశారు.అయితే ప్రస్తుతం కూడా అంత నిధులు లేవని, ఎక్కువ సమస్యాత్మకంగా ఉన్న ఒకటి, రెండు సమస్యలను పరిష్కరించేలా ప్రణాళిక,వ్యయం సిద్ధం చేస్తే త్వరలో కొంత నిధులు మంజూరు చేస్తామని జలమండలి అధికారి అశోక్ రెడ్డి చెప్పడం జరిగింది.ముందుగా కొన్ని పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన అశోక్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, కానీ పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని దాని వల్ల పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, దెబ్బతిన్న డ్రెయినేజీల పునరుద్దరణ కొరకు దాదాపు



3 కోట్ల రూపాయల వరకు నిధులు అవసరమైతాయని, కానీ నిధులు లేనందున కొన్ని అర్జెంట్ ఉన్న పనులు మాత్రమే పూర్తి చేయాలని కొంత నిధులు మంజూరు చేస్తామని చెప్పడం బాదాకరమని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డివిజన్ పరిధులలోని సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి దృష్టి సారించాలని, ఇలా నిధులు లేవని అభివృద్ధి పనులను గాలికి వదిలేస్తే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

## సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : ఉమ్మడి మెదక్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో సైతం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు.. ఆదివారం పెద్ద శంకరంపేటలో చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు..



తెలంగాణ అభివృద్ధికి సైతం కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందని వివరించారు.. సభ్యత్వ నమోదుకు యువత మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులవుతున్నారని ఆమె పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు ఇన్చార్జి లక్ష్మీ నరసయ్య.. నారాయణఖేడ్ నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇంచార్జి రవిశంకర్ .. బిజెపి నాయకులు పత్రి రామకృష్ణ రజినీకాంత్.. మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్.. శ్రవణ్ కుమార్ సుభాష్ జాడు రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

కొల్చారం మేజర్ న్యూస్.బీ . తెలంగాణ ఆడపడుచులు అత్యంత ఆసక్తిగా ఎంతో భక్తిశ్రద్ధలతో బతకమ్మ సంబరాలు చేసుకుంటారు ప్రకృతిని ఆరాధించి చేసుకొని పండగ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీక బతుకమ్మ తెలంగాణలో అన్ని గ్రామాల్లో రంగురంగుల పూలతో అక్క చెల్లెలు ఎంతో సంబరంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో చిన్నపిల్లల నవ్వుల కేరింతలతో వీధుల్లో బతుకమ్మ పేర్చి విధుల్లోని ఆడపడుచులు చుట్టుపక్కల ఇళ్లల్లో ఉండే స్నేహితురాలతో ఎంతో సంబరంగా బతుకమ్మ సంబరాలు మహిళలు ఎంతో ఘనంగా చేసుకుంటున్నారు వివిధ గ్రామాల నుంచి పట్టణాలకు వెళ్లి నివసిస్తున్న గ్రామస్తులు బతుకమ్మ పండగ సందర్భంగా తమ సొంత గ్రామాలకు వచ్చి



బతుకమ్మ తో పాటు దసరా పండగ గురించి వచ్చి బతుకమ్మ పాటలతో వీధుల్లో ఆటలాడుతూ ఎంతో సంబరంగా గడుపుతున్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

నారాయణఖేడ్ మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల్ అంబ్బె%శీ%ద పీర్ల తాండకి చెందిన వలస కూలీలు ఉపాధి కొరకు నేడు కర్ణాటక రాష్ట్రం బీధర్ జిల్లా చిక్లీ గ్రామానికి సోయా కోతకు వెళ్లి తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న ఆటోను ట్రాక్టర్ డీకొని 15 మంది వలస కూలీలు గాయల పాలయి బీదర్ గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారని తెలిసి జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ హుటా హుటిన వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి వైద్య ఖర్చులకి ఆర్థిక సహాయం చేశారు తధానంతరం మీడియా తో మాట్లాడు ఈ వారంలో ఇది 2వ ఘటన ప్రభుత్వం క్షతగాత్రులకు ఎక్స్‌గ్రేసియా అందించి ఆదుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావుతాం కాకుండా ఉండాలి అంటే నారాయణఖేడ్ ఎమ్మెల్యే మరియు జహిరాబాద్ ఎంపీ నారాయణఖేడ్ నియోజకవర్గం నందున్న నిరుద్యోగులకు మరియు వలస కూలీలకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు చేయాలనీ మీడియా ముకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తెలంగాణ రాష్ట్ర ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి నారాయణఖేడ్ తాజా మాజీ జెడ్పిటిసి ఉమ్మడి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ ఖేడ్ మాజీ ఏఎంసీ



వైస్ చైర్మెన్ బాసిత్ ఖేడ్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నమ్లిమేట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి సగర సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణాపూర్ తాజా మాజీ ఎంపిటిసి ఉప్పరి అంజయ్య ర్యాలమడుగు తాజా మాజీ ఎంపిటిసి ఆమ్ర్య నాయక్ కంగ్టి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్కి గంగారం ఖేడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రుద్రారం తాజా మాజీ సర్పంచ్ వడ్ల ప్రభాకర్ కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఖేడ్ గీతా సహకార సంఘం డైరెక్టర్ శంకర్ గౌడ్ అనుముల తుకారం పండరి మరియు తుమ్మల మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 7న కురుమ ప్రతిభా పురస్కార సన్మానం



మద్దూర్/మేజర్ న్యూస్: ఈనెల 7న సిద్దిపేట జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కురుమల ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు కురుమ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలుపుల రాములు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో 10 కి 10 జిపిఏ ఇంటర్లో 950 పైన ఎంసెట్లో పదివేల లోపు ర్యాంకు జేఈఈ లో సీట్ పొందినవారు నూతనంగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారు మండల జిల్లా స్థాయిలో సన్మానం పొందిన వారు వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారు కురుమ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున పైన తెలిపిన వారిలో ప్రతి ఒక్కరు సహకారంలో హాజరై సహకరించాలని కోరారు.

## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### సునీల్ పూరి టైల్స్ కంపెనీ



తూప్రాన్ : మేజర్ న్యూస్: తూప్రాన్ సమీపంలోని నాగులపల్లి శివారులో ఉన్న సునీల్ పురి టైల్స్ కంపెనీలో ప్రతిష్టించబడిన దుర్గాదేవి విగ్రహ మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగాయి. అలాగే అక్కడున్న వైష్ణవిదేవి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిగాయి. ఉత్సవాల నిర్వాహకుడు సునీల్ పూరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొనాలని

### ఐఎన్‌టియుసి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డికి ఆహ్వానం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ లో దేవీ నవరాత్రుల సందర్భంగా టీం నవ దేవి ఆధ్వర్యంలో నిర్వాహకులు శనివారం సంగారెడ్డి జిల్లా ఐఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కార్మిక నాయకులు పి.లక్ష్మారెడ్డి ని కలిసి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందించారు.ఈ సందర్భంగా పి.లక్ష్మారెడ్డిని టీం నవ దేవి సభ్యులు ఘనంగా సన్మానించారు. అమ్మవారి ఉత్సవాల్లో తప్పకుండా పాల్గొంటానని నాయకులు లక్ష్మారెడ్డి నిర్వాహకులతో తెలిపారు. కార్యక్రమంలో టీం నవ దేవి సభ్యులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజకవర్గ సిర్గాపూర్ మండల్ వాగ్దల్ రూప్ల తండా కాంగ్రెస్ నాయకులు ఓయూ జేఏసీ నాయకులు బీంరావ్ నాయక్ తండ్రి మృతి మరియు మనూర్ మండలం దుద్దుగొండా గ్రామ పీర్ గొండ టీచర్ భార్య చెందిన విషయం తెలుసుకోనీ ఆదివారం పార్థిహ దేహానీకి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి ధైర్యాన్ని చెప్పి అంత్యక్రియలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట గ్రామ నాయకులు లక్ష్మణ్ రాథోడ్ శేరి రాజు మాజీ సర్పంచ్ నరేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ మాకొద్దంటూ సమరానికి ప్రణాళిక బద్దంగా
### సిద్ధమవుతున్న గ్రామ యువత

**- పచ్చని పర్యావరణ అటవీ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి కలుషితం చేయొద్దు**

**-అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న వన్యప్రాణులకు డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు వల్ల ప్రమాదం పొంచి ఉంది**




గుమ్మడిదల మేజర్ న్యూస్ : పచ్చని పర్యావరణ అటవీ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసినట్లయితే వాతావరణ కలుషితంతో పాటు వ్యవసాయ ఆధారిత ప్రాంతం వివిధ రసాయన వ్యర్థాలతో కలుషితమవుతుందని గ్రామ యువత పర్యావరణ పరిరక్షణ కోసం ప్రణాళిక బద్ధంగా ఎదు-ర్కొనేందుకు అడుగులు వెయ్యనున్నామని అన్నారు ఆదివారం గ్రామ యువత సమావేశం ఏర్పాటు చేసుకొని మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధి ప్యారానగర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు నిరసిస్తూ పర్యావరణ పరిరక్షణ పోరాట సమితి పేరుతో అన్ని రాజకీయ పార్టీల కలయికతో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చెయ్యకుండా గ్రామస్థాయి నుండి య-ువత ప్రత్యేక ప్రణాళిక బద్ధంగా మండల జిల్లా ఉన్నతాధికారులకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకూడదని నివేదికలు ఇస్తూ నిలిపివేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యేంతవరకు పోరాటం చేస్తామని గ్రామ యువత ఏకతాటిపైకి వచ్చారు నేటి నుండే పర్యావరణ పరిరక్షణ పోరాట సమితి కమిటీ ఏర్పాటు చేసుకొని సంబంధిత శాఖ అధికారుల వద్దకు వినతులతో వెళ్తామని సూచించారు,

## ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే

**- ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం సమరశీల పోరాటాలు**

**- సిపిఎం ఆందోల్ ఏరియా మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్**

పుల్కల్ మేజర్ న్యూస్. బీ ప్రజా సమస్యలపై పోరాడేది ఎర్రజెండానే అని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమెల మాణిక్యం అన్నారు సిపిఎం ఆందోల్ ఏరియా మహాసభ శివంపేటలో జరిగింది ఈ మహాసభల సందర్భంగా పార్టీ ఎర్రజెండా ను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి బుద్ధదేవ్ భట్టాచార్య ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా వాగ్దానాలు చేస్తూ గద్దెనెక్కినాక ప్రజలను మర్చిపోతున్నారని అన్నారు కేంద్రంలోని బిజెపి



ప్రభుత్వం కార్మికులు రైతులు ఉద్యోగులు ప్రజలకు వ్యతిరేకంగా విధానాల ని అవలంబిస్తూ అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ల కు ఊడిగం చేస్తుందని అన్నారు ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని సైడ్ చేయడం కోసం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తుందని అన్నారు నిత్యవసర సరుకులు ధరలు




రోజురోజుకు పెద్ద ఎత్తున పెంచి సామాన్య ప్రజల పై భారాలు వేస్తుందని అన్నారు రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకిక విలువలపై దాడి చేస్తుందని అన్నారు వీటిని ప్రజలు ఐక్యంగా చెప్పి కొట్టాలని కోరినారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రజలకు అండగా సిపిఎం ఎర్రజెండా ఉంటదని అన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు మాట్లాడుతూ పేదల భూములు గుంజుకొని పెద్దలకు అప్పచెబుతున్నారని అన్నారు ధరణిలో పేదల సైన్మెంట్ భూములకు నేటికీ అనేక గ్రామాలలో పట్టా పాస్ పుస్తకాలు రాలేదని అన్నారు పేదలకు భూములు పంచింది ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టుల ఎర్రజెండానే అన్నారు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం అన్నారు సమస్యల పరిష్కారానికి అందులో ఏరియా కన్వీనర్ డి విద్యాసాగర్ చౌటుకూరు మండల బాధ్యులు నాగభూషణం. సురేష్ రాములు ప్రభాకర్ శ్రీశైలం మహేష్ శీను పార్టీ సభ్యులు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ గ్రామ మాజీ ఎంపిటిసి లింగారెడ్డి మేనత్త సుశీలమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ పట్లోళ్ల అనుపమ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నిజాంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి






నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖే నియోజకవర్గం మున్సిపల్ పట్టణ పరిధిలోని తహసీల్దార్ గ్రౌండ్ లో ఆదివారం పీకేఆర్ ట్రస్ట్ మరియు ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణఖేడ్ ప్రీమియం లీగ్ ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి క్రికెట్ టీమ్ సభ్యులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కర్ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ శంకర్ సెట్ రాజేష్,హనుమాండ్లు,వివేకానంద సద్దాం,రామకృష్ణ,నర్సింలు,మాజిద్ కౌన్సిలర్లు, మరియు జూలా నాయక్, మాజీ ఎంపీపీ నారాయణ జాదవ్,పండరినాథ్ మాజీ ఎంపీటీసీ ఆరిఫ్, దీపక్ రెడ్డి యువ నాయకులు,సిద్ధ రెడ్డి ఆకాష్ పాటిల్,శ్రీనివాస్ రెడ్డి, పవన్,వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

### కార్పొరేటర్ని సన్మానించిన సీతారామపురం కాలనీవాసులు



పటాన్ చెరు మేజర్ న్యూస్. బీ. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీ ప్రవేశ ద్వారం ప్రధాన రోడ్డు భారీ వర్షాల వల్ల గుంతల మయంగా మారి కాలనీవాసులకు చాలా ఇబ్బందిగా మారిందని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కి కాలనీవాసులు తెలియజేయగా, కార్పొరేటర్ గారు వెంటనే స్పందించి రోడ్డు ప్రజలు చేయించి మొరంమట్టి వేయించడం జరిగింది.అడిగిన వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసినందుకు కాలనీవాసులు ఆదివారం నాడు కార్పొరేటర్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేస్తూ, శాలువాతో సన్మానించడం జరిగింది.

### ఫాక్స్ సాగర్‌లో అక్రమ భారీ షెడ్స్ నిర్మాణం జరుగుతున్న

# అధికారులు ఎందుకు స్పందించడం లేదు

**ఆకుల సతీష్**







కొంపల్లి మేజర్ న్యూస్ : ఫాక్స్ సాగర్ చెరువు యొక్క ఎఫ్ఎల్టి, బఫర్ జోన్ లో ఒక కంపెనీ ఏకంగా చెరువు ఎఫ్ఎల్టి, బఫర్ జోన్ ఆక్రమించుకొని అనుమతులు లేకుండా గత 20 రోజులుగా అక్రమంగా పెద్ద షెడ్ నిర్మాణం జరుగుతున్నప్పటికి కుత్బుల్లాపూర్ సర్కిల్ జిహెచ్ఎంసి, ఇరిగేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిజెపి నాయకులు ఆకుల సతీష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసి, కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు సహాయ సహకారాలతో చెరువును ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలు జరగడం వల్లనే ఫాక్సాగర్ చెరువు ఉనికే ప్రశ్నార్ధకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకుని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

- బతుకమ్మ ఆడిన మేయర్, కార్పొరేటర్, నాయకులు
- సీఎన్.రెడ్డి చేతుల మీదుగా మహిళలకు కానుకల పంపిణీ





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కాంగ్రెస్ నాయకులు, రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్యఅతిధిగా పాల్గొని గౌరమ్మకు పూజలు చేసిన అనంతరం ఆమె స్వయంగా బతుకమ్మ ఆడుతూ నాయకులను, మహిళలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతీ కాంగ్రెస్ నాయకున్ని ఆహ్వానించి ఇంత పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలు నిర్వహించడం చూడముచ్చటగా ఉందని పేర్కొంటు సీఎన్.రెడ్డిని అభినందించారు. వేడుకల్లో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థులు నవీన్ యాదవ్, అజారుద్దీన్ బతుకమ్మను చేతబూని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బోరబండ కార్పొరేటర్



బాబా ఫసియుద్దీన్ మాట్లాడుతూ సమక్క సారలమ్మ వారసులుగా నిలుస్తున్న అక్కచెల్లేళ్ళు భక్తితో బతుకమ్మను కొలుస్తు మన తెలంగాణ ఆచారాలు, సంస్కృతికి ప్రపంచ దేశాల్లో గుర్తింపు తీసుకవస్తున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న 3 వెయిలకు పైగా ఆడపడుచులకు సీఎన్.రెడ్డి చేతుల మీదుగా బతుకమ్మ కానుకలను అందజేసి బతుకమ్మ , విజయదశిమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, వెంగళరావు నగర్ డివిజన్ నాయకులు నాగార్జున రెడ్డి, స్థానిక నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య సమస్యలే కాదు, పిల్లల్లో మనోవికాశం వృద్ధి చెందుతుంది

**కార్పొరేటర్ విజయ శాంతి**





ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆరోగ్య సమస్యలే కాక యోగాద్వారా పిల్లల్లో మనోవికాశం వృాఎద్ధి చెంది, చురుకుగా ఎదుగుతారని, ఆ ప్రయత్నం లో పిల్లల్ని పెంచడం తల్లితండ్రుల పాత్ర వుండాలని ఆల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆల్వాల్ లో మహర్షి పతంజలి యోగ, హెల్త్ కేర్ కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. యోగా కేంద్ర నిర్వాహకులు యోగా గురు నారాయణ, మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీ నుండి 6వతేదివరకు రెండూ రోజులు 5 నుండి 15 సంవత్సరాల పిల్లలకు ఉద్యమ 8 గంటలనుండి 10 గంటలవరకు యోగా కార్యక్రమం వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం పిల్లలు, ఆరోగ్యంగా చురుకుగా, వినోదంగా ఎదిగేందుకు దోహద పడుతుందని యోగా తో పాటు పిల్లలకు ఎదిగే వయస్సులో మంచి ఆహారం కూడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో లో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచే వారు యోగా గురు 9848409390 గోపినాథ్ ను సమోరాధించాలని తెలిపారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



హయత్నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పలు కాలనీవాసులు అమ్మ వారి మండల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సూర్యనగర్, సీతారాం వురం కాలనీ, రాజప్ప నగర్ లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో డివిజన్లోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు పాటు సంతోషంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారీ, సీనియర్ నాయకులు గంగాని శ్రీను, ఆకుల అరుణ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'రాగానాట్యాలయ' శక్తి పురస్కారాలు ప్రదానం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రాగానాట్యాలయ డైరెక్టర్ రాగరంజని ఆధ్వర్యంలో 'శక్తి పురస్కారాలను' ప్రదానం చేసారు. ఆదివారం త్యాగరాయగానసభలో నిర్వహించారు. ప్రముఖ కథక్‌నాట్యాచార్యులు డా.అంజుబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాగానాట్యాలయ చిన్నారులను అభినందించారు. నృత్యగురువు రాగరంజని క్రమశిక్షణ, నాట్యంపై ఉన్న నిబద్ధతలను ఆయన కొనియాడారు. దైవత్వస్వరూపాలైన చిన్నారులు చే సిన నృత్యాంశాలు కనువిందుచేసాయన్నారు. డా.శంకర్ రామిశెట్టి (పూర్వ అసిస్టెంట్ కమిషినర్ కేవీఎస్), శంకర్ రామన్(డైరెక్టర్ ఆఫ్ ఇమ్మాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్) ,అనిల్ (తబలా మాస్టర్) అతిథులుగా పాల్గొన్నారు. కీర్తన, యశస్వి కార్యక్రమ కోఆర్డినేటర్స్‌గా వ్యవహరించారు. .దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. ఇది రాగానాట్యలయం 14వ కార్యక్రమం. సంస్థ కు చెందిన బాలల నృత్యం , సంగీత కార్యక్రమంగా ఈ ఈవెంట్ నిర్వహించారు. బాలలకు శక్తిపురస్కారాలను ప్రదానం చే సారు. పేరెంట్స్ సహకారం, దైవం ఆశీస్సులతో ఈ కార్యక్రమం జయప్రదం అయ్యింది. డైరెక్టర్ రాగరంజని కార్యక్రమ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## రెడ్డి వుమెన్స్ అసోసియేషన్ వారిచే ఘనంగా బతుకమ్మ సంబురాలు

### సంబురాలలో పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బొబ్బిలి దామోదర్‌రెడ్డి గార్డెన్స్‌లో తెలంగాణ రెడ్డి వుమెన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ సంబురాల కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జిహెచ్ఎమ్‌సి బిజెపి ఫ్లోర్ లీడర్ రాధాధీరజ్‌రెడ్డి, బి.డి రెడ్డి గార్డెన్స్ చైర్మన్ బొబ్బిలి దామోదర్‌రెడ్డిలు పాల్గొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నెలువైన బతుకమ్మ ఉత్సవాలను మహిళలు, మహిళా సంఘాల ప్రతినిదులు ఘనంగా నిర్వహించుకోవడం సంతోషదాయకం అన్నారు. ఉత్సవాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబందాలు ఏర్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి మహిళా సంఘం సభ్యులు నందికొండ గీతారెడ్డి, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బౌగోలిక విధానాలను వై విద్యాన్ని పరి రక్షించుకోవాలి : ప్రొఫెసర్. వేద కుమార్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : బౌగోలిక ఆచరణలను అమలు చేయడం ద్వారాభౌగోళిక వైవిధ్యాన్ని పరిరక్షించకపోతే,భవిష్యత్తు కోసం మన వారసత్వాన్ని, పర్యావరణాన్ని రక్షించలేమని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్. వేదాకుమార్. మణికొండ స్పష్టం చేశారు. ఆదివారం దెక్కన్ హెరిటేజ్ ఆ ధ్వర్యంలో అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే 2024 సందర్భంగా 'జియో హెరిటేజ్ ట్రయల్', 'టాక్ ఆన్ జియో డైవర్సిటీ' ని గచ్చిబౌలి సమీపంలోని ఫక్రుద్దీన్ గుట్ట, ఖాజాగూడ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి దక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వేద కుమార్ మణికొండ. అధ్యక్షతలో, వక్తలు కమతం మహేందర్ రెడ్డి, డైరెక్టర్ (రిటైర్డ్), రామోజు హరగోపాల్, కొత్త తెలంగాణ చరిత్ర బృంధం, చకిలం వేణుగోపాల్ రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, (రిటైర్డ్)జి.ఎస్.ఐ. సోమా రామ్ మూర్తి, సీనియర్ సైంటిస్ట్,(రిటైర్డ్), హైడ్, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్ ఎ.ఆర్.రామ్ రాజ్, హైడ్, శ్రీమతి సకీనా, సేవ్ రాక్స్. జనాబ్ జాజిర్ హుస్సేన్, సభ్యుడు, సాలార్జంగ్ మ్యూజియం, వేముగంటి మురళీకృష్ణ, కెటిసిబి, శ్రీమతి శోభాసింగ్, కార్యదర్శి, ఎఫ్.బి.హెచ్.వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి 2022 నుంచి అంతర్జాతీయ జియో డైవర్సిటీ డే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో జియో హెరిటేజ్ సైట్లపై అవగాహన కల్పించేందుకు ఈ సంవత్సరం ఫక్రుద్దీన్ గుట్టను సందర్శించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దక్కన్ ప్రాంతం ముఖ్యంగా తెలంగాణ గొప్ప భౌగోళిక ప్రాముఖ్యతను కలిగి ఉందని, లక్షల సంవత్సరాల నాటి దక్కనీ రాతి నిర్మాణాల పూర్తి శ్రేణిని కలిగి, అద్భుతమైన భౌగోళిక వైవిధ్యం కలిగి ఉందని, ఇవి ప్రపంచంలోని అతిపెద్ద రాతి నిర్మాణాలలో ఒకటిగా పరిగణించబడుతున్నాయని ఆయన అన్నారు. పాండవుల గుట్ట, భువనగిరి, దేవరకొండ, ఉంద్రు కొండ, బొమ్మలమ్మ గుట్టతో పాటు మరెన్నో రాతి కట్టడాలు, స్థలాలు, ప్రాంతాలను గుర్తించి సంరక్షించాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉందని,ప్రస్తుతం తెలంగాణలో పాండవుల కొండ (పాండవుల గుట్ట)ను మాత్రమే జియోలాజికల్ సర్వే ఇండియా, భారత ప్రభుత్వం అధికారికంగా గుర్తించాయని. ఇప్పటికీ తెలంగాణలో మరెన్నో ప్రదేశాలు ఇలాంటి గుర్తింపుకు అర్హమైనవి ఉన్నా ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదని వేదకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.భౌగోళిక విశిష్టత ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ తరాల కోసం ఈ ప్రదేశాలను గుర్తించి,డాక్యుమెంట్ ద్వారా సంరక్షణ లో ఉంచాలని కోరారు. ప్రదేశాలను పరిరక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రదేశాలకు యునెస్కో ద్వారా అధికారిక గుర్తింపు లభించేలా చూడాలి. తెలంగాణలో పర్యాటక రంగం బాగా వృద్ధి చెందడానికి కూడా ఇది దోహదపడుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కె.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రత్యేకమైన శిలలు, నేలలు, భౌగోళిక ప్రదేశాలు మొదలైన జీవావరణ, భౌగోళిక ప్రదేశాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. భౌగోళిక ఆస్తులు పోతే తిరిగి పొందలేం అని అన్నారు.ఈ సందర్భంగా జిఎస్ఐ డైరెక్టర్ జనరల్ చక్కిలం వేణుగోపాల్ రావుమాట్లాడుతూ, కొండలు భౌగోళిక అద్భుతాలు అని వీటిని హైదరాబాద్ గ్రానైట్ కాంప్లెక్స్ అని పిలువబడుతున్నాయినిస్పష్టం చేశారు. ఇవి 250 కోట్ల సంవత్సరాల క్రితంవని, 10000 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉన్నాయని తెలిపారు తెలంగాణ ప్రాంతంలో తెలియని భౌగోళిక అంశాలు భౌగోళిక వైవిధ్యాలు ఇంకా మిగిలి ఉన్నాయని గుర్తు చేసారు. వాటి పై మరిన్ని అధ్యయనాలు అవసరం అన్నారు.

హరగోపాల్ మాట్లాడుతూ ఖాజాగూడ కొండలు అరుదైన సహజ లాలు అన్నారు. శిలలకు ఫకృద్దీన్ అనే పేరు ఎలా వచ్చిందో వివరించి, దర్గా హజ్రత్ ఫకృద్దీన్ చరిత్రను వివరించారు. తెలంగాణలో మరెన్నో భౌగోళిక ప్రదేశాలు ఉన్నాయని, వాటిని గుర్తించి వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధికి బదులుగా మిలియన్ సంవత్సరాల నాటి సహజ రాతి నిర్మాణం అంతరించిపోవడంపై ఇతర వక్తలందరూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి యొక్క భౌగోళిక మరియు భౌతిక అంశాలైన వివిధ రాతి నిర్మాణాల పరిరక్షణ మరియు పరిరక్షణ అవసరాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర అతిథులు గట్టిగా నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్.ఎస్.ప్రసాద్, శ్రీ.మహేందర్ రెడ్డి, పర్యాటక శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్, శ్రీ వై.సుభాష్ రెడ్డి, రెయిన్ వాటర్ హార్వెస్ట్ నిపుణుడు శ్రీ జనబ్ మహమ్మద్ అఫ్జల్, జనాబ్ ఇలియాస్ ఖాన్, సేవ్ నయాఖిల్లా, లయన్.ఎస్.ధనుంజయ, శ్రీ పి.నరహరి, శ్రీ కృష్ణ. మహమ్మద్. ఒమర్ అలీ, మహమ్మద్. సర్ఫరాజ్. బస్వరాజ్, %ూరాూా%, శ్రీ ఎస్.వెంకటనారాయణ, %ాఇటశీతీం% ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మా అమ్మాయి పెళ్లికి రండి

**-మంత్రులు, ఎమ్మెల్యేలకు పెళ్లి పత్రికలు అందచేసిన ఎమ్మెల్యే 'మర్రి'**







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 27 వ తేదీన జరగబోయే తన ఏకైక కుమార్తె మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్యారెడ్డిల వివాహానికి హాజరు కావాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయన, తన మామ, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పెళ్లి పత్రికను అందచేసి, వివాహానికి రావాలని ఆహ్వానించారు. అదే విధంగా రాష్ట్ర మంత్రు లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నాల ప్రభాకర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరుల ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అంద చేసి, తమ అమ్మాయి పెళ్లికి తప్పకుండా రావాలని వారిని, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



చందానగర్,మేజర్ న్యూస్ : దసరా నవరాత్రి పురస్కరించుకుని పలు అమ్మవారి మండపాలను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సందర్శించారు. 4 వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో, విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమల్లో పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు .ఈ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సకల జగత్తుకు మూలం దుర్గ దేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో శ్రీ శ్రీ శ్రీ కనుక దుర్గ ఉత్సవ కమిటీ హేమంత్, శేఖర్ గజానంద్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గ మాత మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకన్న ఆహ్వానం మేరకు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సంస్కృతి సంప్రదయమైనా పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ



కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ నాయకులు ఎం డి మొయిజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు - తలసాని శ్రీనివాస్ యాదవ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, తన పుట్టినరోజు సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా లలితాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలను అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, దీపక్ గుప్తా, హన్మంతరావు తదితరులు ఉన్నారు.

# ఉప్పల్లో తన్వి బేబీ కిడ్స్ ఫోటో స్టూడియోను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆదివారం ఉప్పల్లోని తన్వి బేబీ కిడ్స్ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "పిల్లల ఫోటో గ్రఫీకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. ప్రతి చిన్నారి వృద్ధి, నవ్వులు, భావాలు ఈ ఫోటో స్టూడియో ద్వారా అద్భుతంగా సజీవంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. తన్వి బేబీ కిడ్స్ ఫోటో స్టూడియోలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రాంగణాలు, సాంకేతిక పరిజ్ఞానం, క్రియేటివ్ థీమ్‌లు అందుబాటులో ఉంటాయని స్టూడియో నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు హాజరై, కొత్తగా ప్రారంభమైన స్టూడియోని సందర్శించారు.



# కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## టిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు వంటేరు ప్రతాపరెడ్డి

**- కెసిఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు - కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు**

**- కెసిఆర్ ధ్యాస తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అన్నారు - పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కేసీఆర్ అన్నారు**

గజ్వేల్ మేజర్ న్యూస్ :-ఆదివారం గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ : గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లరమల రాజకీయాలని మానుకోవాలని కాంగ్రెస్ నాయకులను వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు . 75 సంవత్సరాల కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల హయాంలో



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నలిగిపోయారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసిఆర్ పులి నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ గత పది సంవత్సరాల పరిపాలన కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను నేరుగా అవినీతి లేకుండా గడపగడపకు అందించారన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో భారత దేశంలో నే ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ గారిది అన్నారు, తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు గజ్వేల్ నియోజకవర్గం ఎట్లుండే గత కేసిఆర్ పరిపాలనలో గజ్వేల్ నియోజకవర్గం ఎట్లా అయిందని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు, కెసిఆర్ పరిపాలన హయాంలో గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు ఒక విధంగా చెప్పాలంటే కెసిఆర్ అభివృద్ధి ప్రదాత సంక్షేమ ప్రదాత అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ముంటే గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన 170 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నుండి మంజూరు చేయించి గజ్వేల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కెసిఆర్ అభివృద్ధిలో సంక్షేమంలోగజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలను మార్చారన్నారు. కానీ అబద్ధపు సత్యపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గం లో మంజూరైన 170 కోట్ల రూపాయలను రద్దుచేసి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా ఆసరా పెన్షన్లు వృద్ధాప్య వికలాంగ నేత గీత చేనేత కార్మికులకు పెన్షన్లు, రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరలు కల్పిస్తూ కొనుగోలు చేయడం, అయితవేదికలను ఏర్పాటు చేయడం, ముదిరాజ్ గంగపుత్రులకు ఉపాధి కొరకు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో 100 కోట్ల రూపాయలతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం, గొల్ల కురుమ యాదవుల సోదరులకు ఒక్కో యూనిట్ ద్వారా 1,80,000 విలువ కలిగిన చేప పిల్లలను సబ్సిడీపై అందించడం, రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటును గత కేసిఆర్ ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు, కాకుండా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో రంజాన్ తోఫా ఇవ్వడం జరిగిందన్నారు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ కానుకగా గిఫ్ట్ కానుకగా కేసీఆర్ ఇచ్చారన్నారు, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరల పంపిణీని గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు, అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గం లో ఎటు చూసినా రెండు లైన్ల రోడ్లు దర్శనమిస్తాయన్నారు ఎటు చూసినా పల్లెలు ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉన్నాయన్నారు ఎటు చూసినా హరిత విప్లవం లాగా చెట్లు దర్శమిస్తాయన్నారు, తడి చెత్త పొడి చెత్త కార్యక్రమాల ద్వారా గ్రామాలను పట్టణాలను ఆరోగ్య రహిత గ్రామాలుగా మార్చిన ఘనత కేసిఆర్ గారిది అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించింది కేసీఆర్ అన్నారు.

# కెసిఆర్ కనపడడం లేదని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

## కేసీఆర్ క్షేమమేనా

**పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**



గజ్వేల్ మేజర్ న్యూస్ :-తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదంటూ గజ్వేల్ పోలీస్ స్టేషన్ లో టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పిర్యాదు,చేశారు. తొందరగా కేసీఆర్ ఆచూకీ తెలిపి నియోజకవర్గ ప్రజల ముందుకు తేవాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం గజ్వేల్ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ కేసిఆర్ మిరెక్కడా...? వారం లోగా జాడ తెలవకపోతే, ఇక మేమే వెతుక్కుంటామని,గెలిచి దాదాపు పది నెలలు కావోస్తున్న ఇప్పటికీ గజ్వేల్ నియోజకవర్గంలో మీ జాడలేదు, మీ బాధ్యతల్ని మరిచవా కేసీఆర్ ప్రజల సొమ్ముని వేతనంగా తీసుకుంటున్నావు కదా, నియోజకవర్గ ప్రజల కాలికి ముల్లు దిగితే పంటితో తీస్తనన్నావు కదా, మి యోగ క్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత నిన్ను గెలిపించిన ప్రజల మీద ఉందని అన్నారు.పోలీస్ అధికారులు కేసీఆర్ ఆచూ కీ తెలుసుకుని ప్రజలకు తెలపాలని నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పనులు అసంపూర్తిగా మిగిలాయి వాటిపై ఎవరు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి, పోలీస్ ల నుండి సమాచారం రాకపోతే కేసీఆర్ వ్యవసాయ క్షేత్రాన్ని నేరుగా సందర్శించి యోగక్షేమాలు తెలుసుకుంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, సీనియర్ నాయకులు గోపాల్ రావు, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు బాబ,ములుగు మండలం నరసింహారెడ్డి, నల్ల శ్రీను, శేఖర్, జగదేపూర్ మండల నాయకులు బరిగల నర్సింలు, భువనగిరి రాజు, రతన్, స్వామి, నర్సింలు, రవి, క్యాసారం బాబా, నాయిని తిరుపతి, గిరిమల్లె రాజు, బాలయ్యగారి రాజు గౌడ్, షేర్ల భాస్కర్ , ఫణి కుమార్, కర్ణాకర్ రెడ్డి, భాస్కర్, మన్నె కృపానందం, జాలిగామ శ్రీనివాస్, రాజిరెడ్డిపల్లి రాజు , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాపడి పూజ చండి యాగంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామ పరిధిలోని బాల్కమ్ చెల్క తాండ గ్రామ పంచాయితీలోని భక్తిదాం తండాలో మహా పడిపూజా చండియాగం భవాని మాత సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ కార్యక్రమాలు డీటీవో మూడ్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కొండాపూర్ పీఠధిపతి సంత్ శ్రీ సంగ్రామ్ మహారాజ్ వేద పండితుల సమక్షంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి భవాని మాత సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దీక్షా దారుల ఆహ్వానం మేరకు ఆదివారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ మహాపడి పూజ చండి యాగంలో పాల్గొని భవాని మాత మరియు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కి అభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట జిఎంఆర్ ఫౌండేషన్ సభ్యులు నారాయణఖేడ్ తాజా మాజీ జెడ్పిటిసి ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్,సీతారామ్ తాండ తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ గుబ్బపు



శ్రీనివాస్ మరియు తాజా మాజీ ఎంపిటిసిలు మోహన్ మద్వార్ తాండ తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ రమేష్ చౌహాన్ రాష్ట్ర నాయకులు,ప్రజా ప్రతినిధులు భవాని మాత సేవాలాల్ మహారాజ్ దీక్షా దారులు పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన డిటిఓ మూడ్ కిషన్ నాయక్ కి ధన్యవాదాలు తెలిపారు

# దుర్గమ్మను దర్శించుకున్న సాయి చరణ్



కొల్చారం మేజర్ న్యూస్.బీ మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి గ్రామంలో విగ్రహా దాత ఎంఎస్ఆర్ యువసేనా అధ్యక్షులు మన్నె సాయిచరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వెంకటాపూర్ గ్రామంలో దుర్గామాతను దర్శించుకొని అప్పాజీపల్లిలో దుర్గామాత మండప నిర్వాహకులకు రూ.20వేల నగదును అందజేశారు. ఈసందర్భంగా అప్పాజీపల్లి దుర్గాభవాని ఉత్సవ కమిటీ నిర్వాహకులు సాయిచరణ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం పొతంశెట్టిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఏలు గారి శ్రీనివాస్ రెడ్డి గారిచే నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ గజిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఏలుగారి శ్రీనివాస్ రెడ్డి పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ గడ్డమీద నాగరాణి నరసింహులు మాజీ ఎంపిటిసి సాయిని భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఎంఎస్ఆర్ యువసేనా సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఈఎస్ఐలో ఎమ్మారై స్కానింగ్ ఏర్పాటు చేయాలి

**ఎంపీ సురేష్ షెట్కార్ ను కలిసిన ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్. బీ సంగారెడ్డి జిల్లా రాష్ట్రం లోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ ముఖ్యంగా జిల్లాలో లక్షలాది కార్మికులకు అనారోగ్య సమస్యలపై ఈఎస్ఐ రామచంద్రపురం ఒక్కటే పెద్ద ఈఎస్ఐ ఆసుపత్రి ప్రస్తుతం ఎమ్మారై లాంటి సదుపాయం లేక హైదారాబాద్ సనత్ నగర్ వెళ్లవలసి వస్తుంది కనుక రామచంద్ర పురం ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎమ్మారై ఇతర సౌకర్యాలు కల్పించేందుకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కర్ ఎంపీ ని కలవడం జరిగింది వారు సానుకూలంగా స్పందిచి కేంద్ర కార్మిక శాఖ మంత్రినీ కలిసి ఈఎస్ఐ లో సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపినారు వారికి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మని%శీ%చిన సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొల్కురీ నర్సింహ రెడ్డి.. కార్మికులకు అండగా తెలంగాణ రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల భారత ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి వైద్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ వున్నారని అన్నారు.